## :: " సుందరకాండ పఠనం " – శ్రీ అన్నమాచార్య సంకీర్తన – 19.01.2021 ::

**01.** పల్లవి : పురుషులకు పురుషుడవు పురుషోత్తమా ।
పురుడు లేదిక నీకు పురుషోత్తమా ॥ ॥ పురుషులకు ॥

**02.** చరణం : పొలసులాడకు నీవు పురుషోత్తమా ।
బులిసి లోగగనేల పురుషోత్తమా ।
పొలము రాజవు నీవు పురుషోత్తమా నీ ।
పొలకువదె కంబమున పురుషోత్తమా ॥ ॥ పురుషులకు ॥

**03.** చరణం : పొడవులకు పొడవైన పురుషోత్తమా బిరుదు ।
పుడిసిళ్ళ జల్లితివి పురుషోత్తమా ।
పుడికి సతి గైకొంటి పురుషోత్తమా ।
పొడమె చీకటి తప్పు పురుషోత్తమా ॥ ॥ పురుషులకు ॥

**04.** చరణం : బూటకపు బుద్ధిగల పురుషోత్తమా ।
పోటి గుఱ్ఱపు పసల పురుషోత్తమా ।
మేటి శ్రీ వేంకటము మీద నొసగేనిదివో ।
పూట పూట వరాలు పురుషోత్తమా ॥ ॥ పురుషులకు ॥

\- - -